www.aksharadarbar.com
శుక్రవారం 05, ఏప్రిల్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :57 | సంపుటి :02 | పేజీలు : 05 | వెల : 05

కాంగ్రెస్ మేనిఫెస్టో రిలీజ్

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో న్యాయ్‌పత్ర పేరుతో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను శుక్రవారం ఢిల్లీలో విడుదల చేసింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

\- అక్షర దర్బార్, ఢిల్లీ



వేదిక ఏర్పాట్లను పరిశీలిస్తున్న గండ్ర సత్యనారాయణ రావు, హనుమంతరావు తదితరులు

ఛలో తుక్కుగూడ

రేపే కాంగ్రెస్ బహిరంగ సభ

- మేనిఫెస్టోను వివరించనున్న రాహుల్, ప్రియాంక, ఖర్గే
- ఎన్నికల వేళ కాంగ్రెస్ శ్రేణుల్లో కదనోత్సాహం
- జన జాతర సభకు తరలివెళ్లేందుకు సన్నద్ధం
- సభ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

02

కాంగ్రెస్ శ్రేణుల్లో కదనోత్సాహం కనిపిస్తోంది. శనివారం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో నిర్వహించనున్న జనజాతర భారీ బహిరంగ సభతో ఉత్సాహం రెట్టింపు కానుంది. శుక్రవారం పాంచ్ న్యాయ్ పేరుతో కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టొను విడుదల చేసింది. ఆ మ్యానిఫెస్టొను శనివారం సాయంత్రం తుక్కుగూడలో జరిగే సభలో పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివరించనున్నారు. జన జాతర సభ నిర్వహణకు ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యవేక్షణలో మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు తమకు కేటాయించిన పనులను పూర్తి చేశారు.

\- అక్షర దర్బార్, హైదరాబాద్

భూ కబ్జా

రెచ్చిపోతున్న ఆక్రమణ దారులు

వరంగల్ మహానగరంలో భూ కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ భూములతో పాటు ప్రైవేటు భూములను కూడా కబ్జా చేస్తున్నారు. భూమి ఖాళీగా కనబడితే చాలు డాక్యుమెంట్లు సృష్టించి ఆక్రమిస్తున్నారు. రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారుల సహకారంతో అడ్డూ అదుపు లేకుండా వ్యవహరిస్తున్నారు. దీంతో కష్టపడి కూడబెట్టుకున్న డబ్బుతో కొనుగోలు చేసిన తమ భూముల్లో కబ్జాదారులు పాగా వేస్తుండటంతో బాధితులు నెత్తినోరు బాదుకుంటున్నారు. అక్రమంగా తమ భూములను తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేసిన రెవెన్యూ శాఖ అధికారులపై, ఆక్రమణదారులకు దన్నుగా నిలుస్తున్న పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నా ఫలితం లేకుండా పోతుందని వాపోతున్నారు. దీంతో తమకు న్యాయం చేయాలని కోరుతూ బాధితులు రెవెన్యూ, పోలీస్ శాఖల ఉన్నతాధికారుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. మహానగరంలోని పలు ప్రాంతాల్లోనూ ఈ పరిస్థితి నెలకొంది. తాజాగా హనుమకొండలోని వడ్డేపల్లి రెవెన్యూ శివారులో సుమారు 24 గుంటల ప్రైవేట్ భూమిని కబ్జాదారులు డాక్యుమెంట్లు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకున్న ఉదంతం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఈ భూమి విలువ ప్రస్తుతం మార్కెట్ లో రూ.5.80 కోట్లు. ఖాళీగా ఉన్న ఈ భూమి ఆక్రమణ వెనుక కొందరు రియల్టర్లు ఉన్నట్లు తెలిసింది.

\- అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి



- ఖాళీగా ఉన్న స్థలాలకు డాక్యుమెంట్లు సృష్టి
- రెవెన్యూ అధికారుల సహకారంతో రిజిస్ట్రేషన్
- వడ్డేపల్లి రెవెన్యూ శివారులో రూ.5.80 కోట్ల భూమి ఆక్రమణ
- ఉన్నతాధికారులను ఆశ్రయించిన బాధితులు

02

ఆపరేషన్ ఆకర్ష్..

- ఎమ్మెల్యేలే టార్గెట్
- ఇప్పటికే పలువురు హస్తం గూటికి
- కాంగ్రెస్ లో వలసల జోష్..

04

తాగిన మైకంలో విధుల నిర్వహణ

- అంబులెన్స్ డ్రైవర్ నిర్వాకం
- ఆందోళనకు గురైన రోగి బంధువులు
- చర్యలు తీసుకోవాలని డిమాండ్

03

కాంగ్రెస్‌వి మోసపూరితమైన హామీలు

పొలం బాటలో మాజీ సీఎం కేసీఆర్ ధ్వజం

04

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

వేదిక ఏర్పాట్లను పరిశీలిస్తున్న గండ్ర సత్యనారాయణ రావు, హనుమంతరావు తదితరులు

ఛలో తుక్కుగూడ

- మ్యానిఫెస్టోను వివరించనున్న రాహుల్, ప్రియాంక, ఖర్గే
- ఎన్నికల వేళ కాంగ్రెస్ శ్రేణుల్లో కదనోత్సాహం
- జన జాతర సభకు తరలివెళ్లేందుకు సన్నద్ధం
- సభ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

అక్షర దర్బార్, హైదరాబాద్ : కాంగ్రెస్ శ్రేణుల్లో కదనోత్సాహం కనిపిస్తోంది. శనివారం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో నిర్వహించనున్న జనజాతర భారీ బహిరంగ సభతో ఉత్సాహం రెట్టింపు కానుంది. శుక్రవారం పాంచ్ న్యాయ్ పేరుతో కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేసింది. ఆ మ్యానిఫెస్టోను శనివారం సాయంత్రం తుక్కుగూడలో జరిగే సభలో పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివరించనున్నారు. జన జాతర సభ నిర్వహణకు ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యవేక్షణలో మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు తమకు కేటాయించిన పనులను పూర్తి చేశారు.

కాంగ్రెస్ సెంటిమెంట్..

నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల కోసం తుక్కుగూడలోనే సభ నిర్వహించి ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రకటించి అధికారంలోకి వచ్చింది. అదే సెంటుమెంట్ తో ఇక్కడ సభ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ శ్రేణులు చెపుతున్నారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ఇక్కడి నుంచి శంఖారావం పూరించడానికి సన్నద్ధమయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో కొన్నింటిని ఇప్పటికే అమలు చేశారు. మిగితా వాటిని అమలు చేస్తామని ధీమాగా చెపుతున్నారు. ఈ క్రమంలో పాంచ్ న్యాయ్ హామీలు కూడా కచ్చితంగా దేశమంతా అమలవుతాయని ప్రజలకు ఈ వేదిక ద్వారా గట్టి భరోసా ఇవ్వనున్నారు. జన సమీకరణ ఎంపీ అభ్యర్థులదే బాధ్యత అని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే తేల్చేయడంతో ఎంపీ అభ్యర్థులు జన సమీకరణ కోసం బిజీగా మారిపోయారు. వేదికతో పాటు ఇతర ఏర్పాట్ల బాధ్యతను మంత్రి శ్రీధర్ బాబుకు, మహిళలకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రులు సీతక్క, కొండా సురేఖకు అప్పగించారు.

మూడెకరాల్లో వేదిక

జన జాతర సభలో మూడు వేదికలు ఏర్పాటు చేయనున్నారు. ప్రధాన వేదికలో దాదాపు 300 మంది కూర్చుంటారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీ అభ్యర్థులు, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన వారు, కార్పొరేషన్ ఛైర్మన్లు, డీసీసీ అధ్యక్షులు ఉంటారు. రెండో వేదికపై టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, ముఖ్య నాయకులు కూర్చుంటారు. మూడో వేదికపై కళాకారులు ఆట పాటల ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తారు. ఈ సభకు ప్రధానంగా చేవేళ్ల, సికింద్రబాద్, మల్కాజ్ గిరి, భువనగిరి, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం ప్రాంతాల నుంచి జనాన్ని తరలించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి.

సభను విజయవంతం చేయండి

- జనజాతర సభ మహేశ్వరం నియోజకవర్గ ఇన్ ఛార్జి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జనజాతర సభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని జనజాతర సభ మహేశ్వరం నియోజకవర్గ ఇన్ ఛార్జి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారయణ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు మహేశ్వరం నియోజకవర్గంలోని జిల్లెలగూడ, బాలాపూర్, ఆర్కేపురం, మహేశ్వరం, సరూర్నగర్, కందుకూరు, మీర్పేట ప్రాంతాలల్లో పర్యటించి, అక్కడ నిర్వహించిన జన సమీకరణ కొరకు నిర్వహించిన సన్నాహక సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు తుక్కుగూడలో జన జాతర భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు నడుస్తామన్నారు. జన జాతర సభకు ప్రధాన నాయకులందరూ హాజరవుతారన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జీఎస్సార్ పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి. హనుమంతరావు, ఇతర ముఖ్య నేతలతో కలిసి తుక్కుగూడలో జరిగే జనజాతర సభ ప్రాంగాణంలో ఏర్పాట్లను జీఎస్సార్ పరిశీలించారు.

భూకబ్జా..

ఖాళీ స్థలంపై కబ్జాదారుల కన్ను

- రెచ్చిపోతున్న భూకబ్జా రాయుళ్లు
- ఖాళీగా ఉన్న స్థలాలకు డాక్యుమెంట్లు సృష్టి
- రెవెన్యూ అధికారుల సహకారంతో రిజిస్ట్రేషన్
- వడ్డేపల్లి రెవెన్యూ శివారులో రూ.5.80 కోట్ల భూమి ఆక్రమణ
- ఉన్నతాధికారులను ఆశ్రయించిన బాధితులు

ఖాళీ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన కబ్జాదారులు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి:

వరంగల్ మహానగరంలో భూ కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ భూములతో పాటు ప్రైవేటు భూములను కూడా కబ్జా చేస్తున్నారు. భూమి ఖాళీగా కనబడితే చాలు డాక్యుమెంట్లు సృష్టించి ఆక్రమిస్తున్నారు. రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారుల సహకారంతో అడ్డూ అదుపు లేకుండా వ్యవహరిస్తున్నారు. దీంతో కష్టపడి కూడబెట్టుకున్న డబ్బుతో కొనుగోలు చేసిన తమ భూముల్లో కబ్జాదారులు పాగా వేస్తుండటం వల్ల బాధితులు నెత్తినోరు బాదుకుంటున్నారు. అక్రమంగా తమ భూములను తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేసిన రెవెన్యూ శాఖ అధికారులపై, ఆక్రమణదారులకు దన్నుగా నిలుస్తున్న పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నా ఫలితం లేకుండా పోతుందని వాపోతున్నారు. దీంతో తమకు న్యాయం చేయాలని కోరుతూ బాధితులు రెవెన్యూ, పోలీస్ శాఖల ఉన్నతాధికారుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. మహానగరంలోని పలు ప్రాంతాల్లోనూ ఈ పరిస్థితి నెలకొంది. తాజాగా హనుమకొండలోని వడ్డేపల్లి రెవెన్యూ శివారులో సుమారు 24 గుంటల ప్రైవేట్ భూమిని కబ్జాదారులు డాక్యుమెంట్లు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకున్న ఉదంతం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఈ భూమి విలువ ప్రస్తుతం మార్కెట్ లో రూ.5.80 కోట్లు. ఖాళీగా ఉన్న ఈ భూమి ఆక్రమణ వెనుక కొందరు రియల్టర్లు ఉన్నట్లు తెలిసింది.

- ఏం జరిగిందంటే...

వడ్డేపల్లి రెవెన్యూ శివారులో గల ఓ సర్వే నెంబర్ లో 16.15 ఎకరాల భూమి గతంలో ఓ ప్రైవేట్ వ్యక్తి పేర ఉండగా అతను దీన్ని కొన్ని దశాబ్దాల క్రితం వడ్డేపల్లికి చెందిన వరికోటి ఆగయ్యకు అమ్మాడు. ఆగయ్య కూతురు బతుకమ్మ ప్లాట్లుగా చేసి ఈ భూమిని ఇతరులకు విక్రయించారు. ఈ భూమిలో 224 ప్లాట్ల రిజిస్ట్రేషన్ జరిగినట్లు రికార్డుల ద్వారా తెలుస్తుంది. ఈ ప్లాట్లలో ఒక్కొకటి గుంట, రెండు గుంటలు, మూడు గుంటలు ఉండటంవల్ల వీటిని కొనుగోలు చేసిన వ్యక్తులు మ్యుటేషన్ చేయించుకోలేదు. నివేశన స్థలాలు కావడంవల్ల మ్యుటేషన్ చేయడానికి రెవెన్యూ అధికారులు కూడా ససేమిరా అన్నారు. దీంతో రెవెన్యూ రికార్డుల్లోకి ఈ ప్లాట్ల కొనుగోలుదారుల పేర్లు రాలేదు. నగరం విస్తరిస్తుండటంతో వీరిలో ఎక్కువ మంది ఇక్కడ తమ ప్లాట్లలో ఇండ్లు నిర్మించుకున్నారు. కొన్ని ప్లాట్లు మాత్రం ఖాళీగా ఉన్నాయి. ఇవి కూడా ఒకేచోట ఉండటంతో ఖాళీగా ఉన్న ఈ ప్లాట్లపై కబ్జాదారుల కన్ను పడింది. ఇంకేముంది మొదటి పట్టాదారుడి వారసులు తెరపైకి తీసుకువచ్చి ఖాళీగా ఉన్న ఈ ప్లాట్ల స్థలంలో దాదాపు 24 గుంటల భూమికి డాక్యుమెంట్ సృష్టించారు. దీన్ని వారసుల్లో ఒకరి పేరు తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించారు. రెవెన్యూ అధికారుల నుంచి పట్టాదారు పాసుబుక్, ధరణి పోర్టల్ లోకి వచ్చేశారు.

- స్థలంపైకి కబ్జాదారులు

నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకోవడం ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాన్ని పొందిన కబ్జాదారులు కొద్ది నెలల క్రితం ఈ 24 గుంటల భూమిపైకి వచ్చారు. దీన్ని చదును చేసి నిర్మాణాలు మొదలుపెట్టడంతో ఈ భూమికి సంబంధించిన ప్లాట్ల యజమానులు రంగంలోకి దిగారు. ఇదేమిటని నిలదీస్తే కబ్జాదారులు 24 గంటల భూమికి సంబంధించి తమ వద్ద ఉన్న రిజిస్ట్రేషన్, పాస్ పుస్తకాన్ని చూపెట్టారు. దీంతో బాధితులు రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులను సంప్రదించి ఇదేమిటని, తమకు న్యాయం చేయాలని తమ వద్ద ఉన్న డాక్యుమెంట్లను అందజేశారు. 2003, 2004లో తాము ఈ స్థలాన్ని కొనుగోలు చేశామని చెప్పారు. ఆ తర్వాత హనుమకొండ జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ)ను, వరంగల్ పోలీస్ కమిషనర్ ను కూడా కలిసి తమకు న్యాయం చేయాలని, తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి తమ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్న కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వీరిలో రేణుక, కవిత, నర్సమ్మ, వెంకటరమణ, రాజయ్య బుచ్చమ్మ, మానస, పుష్పలీల, మనోహర్ ఉన్నారు. ఈ నివేశన స్థలాలకు రెవెన్యూ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా పట్టాదారు పాస్ పుస్తకాన్ని జారీ చేయగా ఈ 24 గంటల భూమికి రైతుబంధు పథకం ద్వారా పంట పెట్టుబడి సాయం విడుదల అవుతుండటం విశేషం. ఈ భూమి విలువ ప్రస్తుతం మార్కెట్ లో గజానికి రూ. 20 వేలకు పైగా పలుకుతుంది. ఈ లెక్కన 24 గుంటల విలువ రూ.5.80 కోట్లుగా బాధితులు తెలిపారు. ఇప్పుడు ఉన్నతాధికారులు ఏం చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే.

సమావేశంలో మాట్లాడుతున్న చందుపట్ల కీర్తి రెడ్డి

రైతుల హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి

భూపాలపల్లిలో రైతు సత్యాగ్రహ దీక్ష

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి విమర్శించారు శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో రైతు సత్యాగ్రహ దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీల్లో రూ.2 లక్షల రుణమాఫీ చేయలేదని, పండించిన పంటకు బోనస్ ఇవ్వలేదని రుణమాఫీ కాలేదని ఆరోపించారు. ఈ దీక్షలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, నాయకులు వెన్నంపల్లి పాపయ్య, బట్టు రవి, దొంగల రాజేందర్, మధుసూదన్ రెడ్డి, కంబాల రాజయ్య, నాంపల్లి కుమార్, గట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

తాగిన మైకంలో విధుల నిర్వహణ..?

అంబులెన్స్ డ్రైవర్ నిర్వాకం

ఆందోళనకు గురైన రోగి బంధువులు

చర్యలు తీసుకోవాలని డిమాండ్

నర్సంపేట,అక్షర దర్బార్ : పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ డ్రైవర్ గత రాత్రి తాగిన మైకంలో విధులల నిర్వహణకు వచ్చినట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే.. పట్టణ కేంద్రానికి చెందిన అమనగంటి గోలయ్య అనే వ్యక్తి గుండె సంబంధిత వ్యాధితో పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి అర్ధరాత్రి రాగా, విధుల్లో ఉన్న వైద్యులు వంశీధర్ పరీక్షించి ఎంజీఎం ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. రోగి బంధువులు 108కి ప్రయత్నించగా స్పందించక పోవడంతో ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అంబులెన్స్ కావాలని కోరగా 108లోనే వెళ్ళాలని, పలు సాకులు చూపుతూ కాలయాపన చేయడమే కాకుండా రోగి బంధువులతో గొడవకు దిగారు. ఈ క్రమంలో అంబులెన్స్ డ్రైవర్ తాగిన మైకంలో వాహనంలో రోగిని తరలిస్తుండగా, మార్గమధ్యలో ఆక్సిజన్ అయిపోయింది. దీంతో కోపోద్రిక్తులైన రోగి బంధువులు ఎలాగోలా ఎంజీఎంకు తరలించారు. దీనిపై ఆసుపత్రి సూపరింటెండెంట్ మనోజ్ లాల్ ను వివరణ కోరగా తన దృష్టికి రాలేదని వివరించారు.

జనజాతర సభను విజయవంతం చేయాలి

మల్హర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బడితేల రాజయ్య

అక్షర దర్బార్, మల్హర్ : రేపు తుక్కుగూడలో జరిగే జనజాతర సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో విడుదల చేస్తారని వివరించారు. మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శం

జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శనీయమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మాజీ ఉపప్రధాని, సమతావాది డాక్టర్బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం బాబు జగ్జీవన్ రామ్ కృషి చేశారన్నారు. వివక్ష లేని సమాజం కోసం ఆయన కృషి చేశారని, దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు నగేష్, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆశయాలను కొనసాగించాలి : కలెక్టర్ భవేష్ మిశ్రా

బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కలెక్టర్ భవేష్ మిశ్రా పూలమాల వేసి నివాళులర్పించారు. సమాజంలోని చిట్ట చివరి పేద కుటుంబం వరకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు కృషి చేసినప్పుడే మహనీయుల ఆశయాలు సాధించినట్లు అవుతుందని అన్నారు.

జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎస్పీ

నివాళులర్పిస్తున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత, డీఆర్డీవో నరేష్, డీపీవో నారాయణరావు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు వివిధ కులసంఘాల నాయకులు ఆర్.భద్రయ్య, సారయ్య, సంతోష్ నాయక్, సత్యనారాయణ పాల్గొన్నారు.

పరకాలలో..

అక్షర దర్బార్, పరకాల : బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు పరకాలలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం మండల అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, విగ్రహ కమిటీ అధ్యక్షుడు బొచ్చు అనంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సోద అనిత రామకృష్ణ, పరకాల, నడికూడ మండల ఆధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, బుర్ర దేవేందర్ గౌడ్, ఎస్సీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుడేల్లి సదన్ కుమార్, ఎంపీటీసీ పర్నె మల్లారెడ్డి, పసుల రమేష్, బండి సదానందం, మార్క రఘుపతి గౌడ్, నల్లెల్ల అనిల్, బుర్ర రాజమౌళి, అల్లం రఘునారాయణ పాల్గొన్నారు.

మల్హర్ లో..

అక్షర దర్బార్, మల్హర్ : తాడిచెర్లలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నారమల్ల రాజయ్య, కొలుగూరి సంపత్, చరణ్, రోజన్, సన్నీ, రణధీర్, ఇందారపు హేమంత్, జంగం అనిల్, ఇందారపు శ్రీను, గడ్డం శశి, కేసారపు అరుణ్ పాల్గొన్నారు.

పరకాల: జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

తాడిచెర్ల: వేడుకల్లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

దోమల నివారణకు అద్భుత ఆవిష్కరణ

సరికొత్త పరికరాన్ని తయారు చేసిన దుగ్గొండి వాసి

అక్షర దర్బార్, దుగ్గొండి : అద్భుతమైన ఆవిష్కరణ చేసి ఓ యువకుడు ఔరా అనిపించాడు. వివరాల్లోకి వెళ్తే.. దుగ్గొండి మండలం గోపాలపురం గ్రామానికి చెందిన ముప్పారపు రాజు దోమల నివారణకు ఓ సరికొత్త పరికరాన్ని తయారు చేసి ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన రాజు సోలార్ మస్కిటో టాపర్ పేరుతో సౌర విద్యుత్తుతో పనిచేసే ఓ పరికరాన్ని తయారు చేశాడు. సెన్సార్ సిస్టంతో పనిచేసి ఈ పరికరం రాత్రి కాగానే ఆటోమేటిక్ స్టార్ట్ కావడంతో పాటు

రాజు తయారు చేసిన పరికరం

దోమలను నివారిస్తుంది. దీని తయారీకి రూ.3వేల ఖర్చుతో పాటు రెండు రోజుల సమయాన్ని కేటాయించినట్లు తెలిపారు.

ఉపాధి పనుల పరిశీలన..

అక్షర దర్బార్, మల్హర్ : మండలంలోని నాచారం గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎన్ఐఆర్డీ ప్రొఫెసర్ డాక్టర్ ముత్యాలు శుక్రవారం పరిశీలించారు. క్లస్టర్ ఫెసిలిటేషన్ ప్రాజెక్టులో భాగంగా చెరువు పూడికతీత పనులను పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్డీ కో ఆర్డినేటర్ రఘు, జిల్లా కో ఆర్డినేటర్లు నితిన్, నాగేంద్ర, ఏపీవో గిరి, హరీష్, టెక్నికల్ అసిస్టెంట్లు రమేష్, శేఖర్, సీసీ వెంకట్, కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్ పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న డాక్టర్ ముత్యాలు

చిట్ ఫండ్ ఎండీ బాపురావు ఆరోపణలు నిరాధారం..

స్పష్టం చేసిన నాగుర్ల వెంకటేశ్వర్లు

అక్షర దర్బార్, పరకాల : నాపై, పిల్లల నాగరాజుపై సోమనాథ్ చిట్ ఫండ్ ఎండీ దుమాల బాపూరావు, ఆయన కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణలు నిరాధారమైనవని నాగూర్ల వెంకటేశ్వర్లు తెలిపారు. సోమనాథ్ చిట్ ఫండ్ అనే సంస్థకు నాకు ఎలాంటి సంబంధం లేదని, నా ప్రతిష్టకు, నా గౌరవానికి ఎలాంటి భంగం కలగకుండా సంస్థను నడుపుతానని నమ్మ బలికి నన్ను 2017 –18లో నా భాగస్వామ్యంతో రెండేళ్ల కాలంలోనే సుమారు రూ.కోటిన్నర చెల్లించి హైదరాబాద్ ఆర్బిట్ ఫార్మా కంపెనీ ఏర్పాటు చేసి బాపురావు తన కుమారులకు అప్పగించాడని తెలిపారు. తన విధానాలను నచ్చక వ్యతిరేకించినందుకు నన్ను ఆ సంస్థ నుంచి గెంటేసినాడని తెలిపారు. నాతోపాటు ఉన్న ఇద్దరు డైరెక్టర్లను కూడా వెళ్లగొట్టి రెండు సంస్థలు చేజెక్కించుకొని ఫైనాన్స్ సంస్థను నష్టపరిచాడని పేర్కొన్నారు. నా ద్వారా చిట్టీలు వేసిన వారికి రూ.కోటి తొంబై మూడు లక్షలు ఇవ్వాల్సిందిగా కోరామని, కానీ చిట్ ఫండ్ యజమాని బాపురావు తన వ్యక్తి గత సమస్యలతో ఆత్మహత్య చేసుకుంటే నేను ఎలా బాధ్యున్ని అవుతానని ప్రశ్నించాడు. నేనేం టో నా మనస్తత్వం ఏంటో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలందరికీ తెలుసు అని, బాబురావు కుటుంబ సభ్యులు నాపై, నాగరాజుపై చేసిన ఆరోపణలను అవాస్తవాలని స్పష్టం చేశారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ఆపరేషన్ ఆకర్ష్..

- ఎమ్మెల్యేలే టార్గెట్
- ఇప్పటికే పలువురు హస్తం గూటికి
- కాంగ్రెస్ లో వలసల జోష్..

అక్షర దర్బార్, హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు ఊపందుకుంది. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి లాగేయాలని హైకమాండ్ ఆదేశాలు చకచకా అమలవుతున్నాయి. ఆపరేషన్ ఆకర్ష్ కు ఎవరు అతీతులు కాదని అధిష్టానం తేల్చిచెప్పడంతో తప్పని సరిగా పార్టీ కండువా కప్పేస్తున్నారు. పార్టీలోకి చేర్చు కోవాలని స్థానిక ప్రజాప్రతినిధులకు ఇష్టం లేకపో యినా పార్టీ ఆదేశానుసారం చేర్చుకుంటున్నారు. కొన్ని చోట్ల చేరే వారికి కూడా ఇష్టం లేకపోయినా ఎలాగో అలాగా బలవంతంగా పార్టీ ఫిరాయింపులు చేయించేస్తున్నారు. గత మూడు రోజులుగా జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో చేరికలు వేగంగా జరుగుతు న్నాయి. నగరంలోనూ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్ల చేరికలు ఇప్పటికే జరుగగా, త్వరలో మరికొంత మంది జాయిన్ కావడానికి సిద్ధపడ్డారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నేతలను ఇప్పటికే ప్రభావితం చేశారు. కాంగ్రెస్ టార్గెట్ మాత్రం ఎమ్మెల్యేలే అని కచ్చితంగా చెప్పవచ్చు. ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దానం నా గేందర్, కడియం శ్రీహరి కాంగ్రెస్ లో చేరారు. అతి త్వరలో మరికొంత మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కం డువా కప్పుకోవడం లాంఛనం కానుంది. బీఆర్ఎస్ శా సనసభ పక్షాన్ని విలీనం చేయడమే లక్ష్యంగా పార్టీ ముందుకు పోతుందనడంలో అతిశయోక్తి లేదు.

కాంగ్రెస్‌లోకి జోరుగా వలసలు..

హస్తం గూటికి బీఆర్ఎస్ పార్టీకి చెందిన పెద్దపల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ నేత, వరంగల్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ కొద్ది రోజుల క్రితం పార్టీలో చేరారు. ఆ తర్వాత పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక కాంగ్రెస్ లో చేరే వారి సంఖ్య విపరీతంగా పెరిగింది. రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు, ఆయన కుమార్తె హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య చేరడం రాత్రికి రాత్రే జరిగాయి. తాజాగా మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం కాంగ్రెస్ కు జై కొట్టారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్ లో చేరకున్నా ఆ పార్టీ సమావేశాలకు హాజర య్యారు. లాంఛనంగా చేరడమే మిగిలింది. జయశం కర్ భూపాలపల్లి జిల్లాలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ సమక్షంలో ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ తీర్థం తీసుకున్నారు. డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, ఇద్దరు కౌన్సిలర్లు, మరికొంత మంది మాజీ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే రాంచంద్రునా యక్ సమక్షంలో కండువా మార్చుకున్నారు. గ్రేటర్ వరంగల్ లోని పలువురు కార్పొరేటర్లు మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లోకి అడుగుపెట్టారు.

జనగామ జిల్లాలోని తరిగొప్పుల, బచ్చన్నపేట మండలాల బీఆర్ఎస్ నేతలకు జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కండువా కప్పారు. లింగాలగణపురం జెడ్పీటీసీ వంశీధర్ రెడ్డి, పీఏసీఎస్ పాలక మండలి సభ్యులు కడియం శ్రీహరి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ పెద్దలు చేరికలను ప్రోత్సహించడంతో వలసలే లక్ష్యంగా ఆయా ప్రాంతాల నేతలు దృష్టి పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా నేతలంతా చేరికలపైనే కసరత్తు చేస్తున్నారు. ఎక్కడికక్కడ ఏ స్థాయి నాయకుడినైనా సరే ఒప్పించి పార్టీలోకి తీసుకురావాల్సిందేనని పార్టీ హుకుం జారీ చేసింది. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోకుండా ముందుకెళ్తున్నారు. కొన్ని చోట్ల పార్టీలో చేర్చుకునే వారికి ఇష్టం లేకపోయినా జాయిన్ చేసుకుంటున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ లో ఉన్న వర్గాలతో తలనొప్పి ఉండగా.. కొత్తగా చేరిన వారితో మరింత తలనొప్పిగా మారింది. పాత, కొత్త వారు పార్టీలో సర్దుకుపోయి పనిచేయాలని నేతలు కింది స్థాయి కేడర్ కు సూచిస్తున్నారు. ఎన్నికలు అయ్యేదాక అంతర్గత విభేదాలు బయటకు పొక్కకుండా, పార్టీకి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారి పట్ల వరంగల్ కాంగ్రెస్ నేతలు మంత్రి కొండా సురేఖ వద్ద ఆవేదన వ్యక్తం చేయగా.. పాత కొత్త వారిని రెండు కండ్ల లాగా చూసుకుంటామని మంత్రి ఓ సమావేశంలో చెప్పడం గమనార్హం. ఏది ఏమైనా పార్టీల ఫిరాయిం పుల జోరు ఎన్నికలు అయ్యేదాక కొనసాగుతుందని కాంగ్రెస్ ప్రముఖులు చెపుతున్నారు.

పూజల్లో పాల్గొన్న మహిళలు

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : చిట్యాల మండలం జూకల్ గ్రామంలో శుక్రవారం శ్రీ వెంకటేశ్వరస్వామి, సీతారామాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో వేద పండితులు వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

బీజేపీ మండల అధ్యక్షుడిగా ప్రభాకర్

అక్షర దర్బార్, మల్హర్ : మంథని అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోని తొమ్మిది మండలాలకు బీజేపీ అధ్యక్షు లను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మల్హర్ మండల అధ్యక్షుడిగా ముదుతనపల్లి ప్రభాకర్ రెండో సారి నియమితులయ్యారు. కాగా తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలు కల్పించిన సునీల్ రెడ్డికి, పార్టీ పెద్దలకు ప్రభాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వార్డుల వారీగా కాంగ్రెస్ ఎన్నికల కమిటీలు..

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా భూపాల పల్లి మున్సిపల్ వార్డుల్లో ఎన్నికల కమిటీలను నియమిస్తున్నట్లు పార్లమెంటు ఎలక్షన్ వార్డు కమిటీ ముఖ్యులు చల్లూరి సమ్మయ్య, ఎండీ శంషోద్దీన్ శుక్రవారం తెలిపారు. కాసింపల్లి గ్రామం 13వ వార్డులో 50 ఓట్లకు ఒకరి చొప్పున ఇన్చార్జీని నియమించారు. కార్యక్రమంలో కాసింపల్లి మాజీ సర్పంచ్ గుమాస భూమయ్య, నా యకులు మంగళపల్లి బాలరాజు, బడితల వెంకటస్వామి, జోరు వెంకటేశ్వర్లు, ముత్యాల శ్యామ్, తాటి అశోక్, దేవినేని రవీందర్, జోడు రాజు, గోని శ్రావణ్, శెట్టి శ్రావణ్, యూత్ నాయకులు బడితల ప్రసాద్, పులి వేణుగోపాల్, రమేష్, గండి చిరంజీవి, 12వ వార్డు ముఖ్యులు కట్ల బ్రహ్మం, కొడాలి రాజయ్య, సల్లూరి సారయ్య, బిల్లా అశోక్ రెడ్డి, కట్లా రాకేష్ పాల్గొన్నారు

సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్‌వి మోసపూరితమైన హామీలు

పొలం బాట కార్యక్రమంలో మాజీ సీఎం కేసీఆర్ ధ్వజం

అక్షర దర్బార్, కరీంనగర్ : మోసపూరితమైన హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మాజీ సీఎం కేసీఆర్ ధ్వజమెత్తారు. 2014కు ముందు ఏ పరిస్థితి ఉండేదో ఇప్పుడు మళ్లీ ఆ పరిస్థితి చూస్తున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పొలం బాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వ హించారు. ఎండిన పంటలను పరిశీలించిన అనంతరం సిరిసిల్లలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు కాంగ్రెస్ అసమర్థత పాలన వల్లే పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్య చేసుకున్న 209 మంది రైతుల వివరాలను సీఎస్ కు పంపించామని తెలిపారు. సీఎం అడిగిన 4 గంటల్లోనే మృతి చెందిన రైతుల వివరాలను పంపించామని స్పష్టం చేశారు. రైతుల కుటుంబాలను ఆదుకోకపోతే ఈ ప్రభుత్వానికి ఉసురు తగులుతుందని శాపనార్థాలు పెట్టారు. కొత్త ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని 4 నెలలు మాట్లాడలేదని మాజీ సీఎం కేసీఆర్అన్నారు.

పొలం బాటలో పాల్గొన్న మాజీ సీఎం కేసీఆర్

భారీగా గంజాయి పట్టివేత..

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : అక్రమంగా గంజాయి తరలిస్తుండగా వరంగల్ జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది పట్టు కున్నారు. నవజీవన్ ఎక్స్ ప్రెస్ రైలులో తనిఖీలు చేస్తుండగా జనరల్ బోగీలో మహారాష్ట్రకు చెందిన చందాబాయి, ఉషా అనే ఇద్దరు మహిళలు అనుమానాస్ప దంగా కనిపించారు. వారు కూర్చున్న సీట్ల కింద ప్లాస్టిక్ సంచులను తనిఖీ చేయగా వాటిలో గంజాయిను పోలీసులు గుర్తించారు. ఆ బ్యాగుల్లో రూ.50.85లక్షల విలువగల 203 కేజీల ఎండు గంజాయిను గుర్తించారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆర్పీఎఫ్ ఎస్సై సుభాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు జీఆర్పీ సీఐ నరేష్ కేసు నమోదు చేశారు.

పట్టుబడిన గంజాయిని చూపిస్తున్న పోలీసులు

బీజేపీలోకి చేరికలు..

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : వర్ధన్నపేట నియోజకవర్గం బండ ఔతాపురం గ్రామానికి చెందిన నెరెళ్ల కుమార్ గౌడ్, ఉల్లి యాకయ్య, సింగనబోయిన యాకయ్య, బొర్రా లక్ష్మయ్య, గంగాపురం లచ్చమ్మ, నెరెళ్ల సంధ్య, మారుపట్ల వెంకటయ్య, కలమ్మ తదితరులు శుక్రవారం బీజేపీలో చేరారు. వీరికి అరూరి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే శ్రీరాములు, జెడ్పీ వైస్ చైర్మన్ శ్రీరాములు, మాజీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, కేశవ రెడ్డి, జనరల్ సెక్రెటరీ రాజేశ్వరరావు, మండల అధ్యక్షుడు కుమారస్వామి పాల్గొన్నారు.